Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
( Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:10(5), October, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

# శాంతిపర్వం-ఆనుశాసనిక పర్వంల ఆధారంగా తిక్కన నుడికారం : తెలుగు భాషా విస్తరణ

**డా.డి.యువశ్రీ, డా.జి.ఇందిరా ప్రియదర్శిని, డా.పి.డి.సెల్వి**
శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయము,
తిరుపతి, చరవాణి: 9885940011

## పరిచయం:

తెలుగు భాష క్రీ.పూ. నుంచే విశ్వ వ్యాప్తంగా ప్రజ్వరిల్లుతూ వుంది. దక్షిణ భారతదేశాన్ని పరిపాలించిన శాతవాహనుల కాలంలో పలు భాషలు వాడుకలో ఉన్నాయి. అయినప్పటికీ శాతవాహనులు తెలుగు భాషకు ప్రత్యేక స్థానాన్ని కల్పించారు. ప్రజల భాషగా తెలుగు భాషను అభివృద్ధి చేశారు. హాలుడు రాసిన 'గాథాసప్తశతి'లో తెలుగు పదాలు కొన్ని కనిపిస్తాయి. దీన్ని బట్టి తెలుగు భాషకు ఆనాటికాలంలో ఎంత ప్రాముఖ్యత ఉండేదో తెలుస్తుంది. ప్రాచీన శాసనాల్లో కూడా తెలుగు భాషా పదాలు చోటుచేసుకొన్నాయి. నన్నయ కాలం నుండి తెలుగు వాఙ్మయం గ్రంథాల రూపంలో వినుతికెక్కింది. కానీ, నన్నయ నుంచి చిన్నయ దాకా వెలువడిన తెలుగు గ్రంథాల్లో సంస్కృత భాషకు ఆధిక్యత కనిపిస్తుంది.

ఈ ఆధునిక యుగంలో తెలుగు భాష వ్యావహారిక ధోరణిని సంతరించుకొంది. ఇలా ప్రారంభమైన తెలుగు భాషలో కథ, నవల, నాటకం, వ్యాసం, కవిత్వం వంటి ప్రక్రియలు చోటు చేసుకొన్నాయి. వీటి మీద ఇతర భాషల ప్రభావం ఉందని విజ్ఞుల విశ్వాసం. అప్పటి వరకు స్వతంత్రంగా ఉన్న భాష అనేక భాషల ప్రభావానికి గురైంది. కాబట్టి ఇతర భాషల ప్రభావం తెలుగు భాషపై పెరుగుతున్న నేపథ్యంలో తెలుగును కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిది. మన తెలుగు భాష నాటి నుండి నేటి వరకు ఘనమైన చరిత్ర, అత్యున్నత సంస్కృతి కలిగి ఉంది.

## తెలుగు భాష రమ్యత:

నన్నయ, తిక్కన, ఎర్రన ఈ ముగ్గురు కవులు సంస్కృతంలోని మహాభారతాన్ని తెలుగులోకి అనువదించి, తెలుగు సాహిత్యానికి పటిష్టమైన పునాదిని వేశారు. నన్నయతోనే తెలుగు కవిత్వం ప్రారంభమైంది. ఆ తర్వాత 12వ శతాబ్దంలో 'జాను తెనుగు' అనే కొత్త పద్ధతిలో నన్నెచోడుడు రచనలు చేసి కవులందరిలోనూ కవిరాజు అనే బిరుదును పొందాడు.


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
( Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:10(5), October, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in


**నుడికారం:**

'నుడి' అంటే మాట, వాక్యం, భాష, ఉచ్చారణ. దీన్నే 'నుడికారం' అని కూడా వ్యవహరిస్తారు. నుడికారం వల్ల మాటల్లో ఉండే మాధుర్యం, పద ప్రయోగంలో ఉన్న చాతుర్యం, భాషలోని అందం, రసం బహిర్గతమవుతాయి.

**తిక్కన నుడికారం:**

కవిత్రయంలో మొదటి వాడు నన్నయ. రెండవవాడు తిక్కన. నన్నయ తెలుగు మహాభారతంలో 2 పర్వాలను రచిస్తే తిక్కన ఏకదాటిగా 15 పర్వాలను రచించాడు. తిక్కన మనుమసిద్ధి ఆస్థాన కవి మాత్రమే కాకుండా మంత్రిగా రాజ్యపాలనలో అతనికి సహకరించాడు. మనుమసిద్ధి మహారాజు తన దాయాదైన విజయాదిత్యుని చేత రాజ్యాన్ని 1/2 కోల్పోయినప్పుడు తిక్కన రాయబారిగా వెళ్ళి తన పాండితీ ప్రతిభతో గణపతిదేవుడిని మెప్పించి మనుమసిద్ధికి తిరిగి తన రాజ్యాన్ని ఇప్పించాడు. దీని ఆధారంగానే మహాభారతంలోని ఉద్యోగపర్వంలో రాయబార ఘట్టాన్ని పాత్రలకనుగుణంగా మలిచాడు. దీనిలో నాటకీయత గోచరిస్తుంది. మహాభారతంలో ఎక్కువ పాత్రలు మనకు కనిపిస్తాయి. వాటిలో మనకు భిన్నత్వం గోచరిస్తుంది.

తిక్కన నాటకీయతకు సాత్త్విక, సంచారీ అనుభవాలను ఆధారంగా చేసుకొని ప్రతి పాత్రలో ఈ భావాలను ప్రవేశపెట్టి నాటకీయతను పెంచిపోషించాడు. మహాభారతంలో ప్రధాన రసం శాంత రసం. ధర్మరాజు ప్రవృత్తి శాంత రసానికి అనుగుణంగానే ఉంది. ధర్మరాజును శాంత స్వభావుడుగా, మంచి నేర్పరిగా తిక్కన చక్కగా వర్ణించాడు. తిక్కన శాంత రసంతోపాటు వీర, రౌద్ర, బీభత్స, శృంగార మొదలైన నవరసాలను సందర్భోచితంగా, సమర్థవంతంగా పోషించాడు. తిక్కన రచనలో చోటుచేసుకొన్న అతని నుడికారాన్ని సమగ్రంగా పరిశీలించటం చాలాకష్టం. కాబట్టి మచ్చుకు రెండు పర్వాలు శాంతి పర్వము, ఆనుశాసనిక పర్వల్లోని నుడికారాన్ని మాత్రమే ఈ పత్రం ప్రస్తావిస్తుంది. దీని ఆధారంగా "తెలుగు భాషా పరివ్యాప్తికి తిక్కన నుడికారం" ఏ మేరకు ఉపయోగపడుతుందో అంచనా వేయవచ్చు.

**శాంతిపర్వములో తిక్కన నుడికారం:**

తిక్కన పద్య కృషిలో ఉదాత్తమైన భావనకు, కథా గాంభీర్యానికి అనుగుణంగా శాంతిపర్వములో ప్రతి ఆశ్వాసంలో పాత్రను బట్టి సరళమైన తెలుగు నుడికారాన్ని వాడాడు. శాంతిపర్వంలో తిక్కన ప్రయోగించిన పదాల కూర్పును కొన్ని ఉపాఖ్యానాల ద్వారా గ్రహించవచ్చు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
( Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:10(5), October, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

- అర్జునుడు కర్ణుణ్ణి హతమార్చాడు. దానికి కారణం అర్జునుడి యుద్ధ నైపుణ్యమేగాక కర్ణుడికి ఏర్పడిన ఇబ్బందులు కూడా పరిగణింపదగ్గవి. వాటివల్ల కర్ణుడికి ప్రతికూలత ఏర్పడింది. అది అర్జునుడికి అనుకూలతగా తోడ్పడింది.

చ. **'వినుము నరేంద్ర! విప్రుఁడలివెన్, జమదగ్నిసుతుండు శాప మి**
**చ్చె, నమరభర్త వంచనము సేసె, వరం బని కోరి కుంతి మా**
**న్పె నలుక, భీష్ముఁడర్ధరథుఁజేసి యడంచెఁ, గలంచె మద్రరా**
**జనుచిత మాడి, శౌరి విధియయ్యె, నరుండనిఁ జంపెఁగర్ణునిన్'.**

**(శాంతిపర్వము, ప్రథమాశ్వాసము, పద్యం:35, పుట:18)**

ధర్మరాజా! నేను చెప్పేది విని గ్రహించుము. బ్రాహ్మణుడు కర్ణుడిని కోపగించి శపించాడు. ఆ తరువాత పరశురాముడు శాపం పెట్టాడు. ఇంద్రుడు మోసం చేసి సహజ కవచకుండలాలను గ్రహించాడు. కుంతి వరమనే నెపంతో కోరి కోపాన్ని మాన్పింది; భీష్ముడు కర్ణుడిని అర్ధరథుడిగా చేసి అగౌరవపరిచాడు; శల్యుడు అనుచిత సంభాషణలతో కర్ణుడి హృదయాన్ని కలత పెట్టాడు. కృష్ణుడు అతడికి దాటరాని విధిగా నిలిచాడు. ఇన్ని జరుగగా అర్జునుడు కర్ణుడిని రణరంగంలో వధించగలిగాడు! ఈ పద్యంలో కర్ణుడికి ఏర్పడిన ప్రతికూలతల జాబితా చక్కగా ఇవ్వబడింది.

- తిక్కన పాత్రలు సజీవంగా, స్వయంగా ప్రకాశిస్తూ ఉంటాయి. సన్నివేశాన్ని బట్టి ఆయా పాత్రలు తమ గుణగణాలను ప్రదర్శించేటట్లు తిక్కన చేయగలడు. మహాభారతాన్ని ఏ దృష్టితో పరిశీలించినా ఆ పాత్రలు మనకు అదే దృష్టి కోణంలో కనిపిస్తాయి. భీష్ముడు మొదటి నుండి చివర వరకు దుర్యోధనుడిని యుద్ధ రంగానికి నడిపించడంలో ముఖ్యపాత్ర వహించాడు. చివరికి అంపశయ్యపై ఒరిగి అందరి దృష్టిని ఆకర్షించాడు. శ్రీకృష్ణుడి అనుగ్రహానికి పాత్రుడయ్యాడు. అతని అనుపమత్వాన్ని ఆవిష్కరించే విధంగా తిక్కన పద్యం చోటు చేసుకొంది. కృష్ణుడు భీష్ముణ్ణి ఈ విధంగా ప్రశంసించాడు.

"క్షత్రియుడుగా జన్మించాడు. మహర్షులవలె ద్వంద్వాతీతుడయ్యాడు, ప్రకాశిస్తున్న సౌందర్యమూర్తి. విభ్రాజమానమై అత్యున్నతంగా వెలుగొందే నడవడిక కలవాడు; స్త్రీ సమూహానికి మనోహరమైన నైపుణ్య సంపద కలవాడు; బ్రహ్మచర్య దీక్షచేత మన్మథుడిని జయించినవాడు; ఇట్లాంటి జన్మలు మరెక్కడైనా సంభవిస్తాయా?"

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
( Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:10(5), October, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

**ఉ. ‘రా జటె! రాగ హీనుఁడటె! రాజిత సుందరమూర్తి యట్టే! వి**
**భ్రాజిత సంపదున్నతి విభాసిత వర్తనుఁడట్టె! కామినీ**
**రాజి మనోజ్ఞభంగి చతురత్వ ధనుండటె! బ్రహ్మచర్య దీ**
**క్షా జిత మన్మథుండు నటె! జన్మము లిట్టివి యెందు గల్గునే?**

**(శాంతిపర్వము, ద్వితీయాశ్వాసము, పద్యం:103, పుట:211)**

ఈ పద్యంలో సంస్కృత పదాలు ఎక్కువగా చోటుచేసుకొన్నాయి. ‘అటె’ అనే పదం పలుమార్లు పునరావృతమవ్వడం గమనార్హం. దీనిలో మాధుర్యం కూడా వుంది. తిక్కన ప్రతిభకు ఈ పద్యం తార్కాణం.

- తిక్కన కథ చెప్పేటప్పుడు అక్కడక్కడా సూక్తులను కూడా అందంగా పొందుపరుస్తాడు. రాజెలా ఉండాలో, ప్రజలెలా ఉండాలో, వారి మధ్య సాన్నిహిత్యం ఎలా ఉండాలో తెలియజేసే కందపద్యాన్ని అందంగా ఆవిష్కరించాడు. దీనిలో అధికపాలు సంస్కృతమే ఉన్నప్పటికీ అది తెలుగులాగే మన మనసును ఆకట్టుకొంటుంది. ఇదే ఆ పద్యం–

**క. రాజునకుఁబ్రజ శరీరము**
**రాజు ప్రజకునాత్మ; కాన రాజుం బ్రజయున్**
**రాజోత్తమ! యన్యోన్య వి**
**రాజితులై యుండవలయు రక్షార్చనలన్.’**

**(శాంతిపర్వము, ద్వితీయాశ్వాసము,పద్యం:274, పుట:276)**

‘రాజశ్రేష్ఠుడవైన ఓ ధర్మరాజా! ప్రజలు రాజుకు శరీరం వంటి వారు. ప్రజలకు రాజు ఆత్మ వంటి వాడు. అందుచేత రాజు ప్రజలను సంరక్షించటంలోనూ, ప్రజలు రాజును సేవించటంలోనూ పరస్పరం విద్యుక్త ధర్మాలను నెరవేరుస్తూ ప్రకాశించాలి.’

‘రాజునకు ప్రజ శరీరము, రాజు ప్రజకు నాత్మ’ వంటి సూక్తులను ప్రయోగించి తిక్కన తన రచనావైభవాన్ని చాటుకొన్నాడు. ఈ విధంగా తిక్కన శాంతిపర్వంలో వాడిన నుడికారంలో పాత్రల సంభాషణ స్వభావ సహజంగా వాడి తన రచనా విశిష్టతను చాటుకొన్నాడు.

- బోయవాడి వలలో ఇరుక్కొన్న పిల్లిని ఎలుక కాపాడే తరుణంలో తిక్కన వాడిన నుడికారం, పదాల పొందిక పాఠకులకు అర్థమయ్యే విధంగా ఉంది. ఎలుకా–పిల్లీ పరస్పరం శత్రువులైనప్పటికీ శత్రువుల ఆపదను తప్పించుకోవడంలో పరస్పరం సహకరించుకొన్నాయి. ఈ విషయాన్ని తిక్కన హృద్యమైన పద్యంలో నిక్షేపించాడు. ఈ పద్యంలో ఎక్కువ తెలుగు

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
( Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:10(5), October, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

పదాలే కనిపిస్తున్నాయి. తెలుగు నుడికారపు సొంపును, తేటపరచే తీరును ఇక్కడ గమనించవచ్చు.

**క.** **'బలు పగఱ వలని యాపద**
**దలఁగుటకును రిపుని హీనతరు నైనఁదనుం**
**గలిపికొని బ్రదుకుటకు ని**
**య్యెలుకయుఁబిల్లియును వెరవు లెఱిఁగించెఁదగన్'**

**(శాంతిపర్వము, తృతీయాశ్వాసము, పద్యం:243, పుట:418)**

బలంగల శత్రువుల వలన కలిగే ఆపదలను తొలగించుకొనటానికీ అల్పుడైన శత్రువునైనా తనతో కలుపుకొని జీవించటానికి తగిన ఉపాయాన్ని ఎలుకా-పిల్లీ తెలిపాయి.

- ఆడ పావురం బోయవాడి వలలో తగులుకొంది. ఆడపావురం ఎంత ముఖ్యమైన పాత్రను పోషిస్తూ వుందో మగ పావురం చెప్పింది. మగ పావురం మాటలను ఆడ పావురం విని ఆనందించింది. దాని అంతరంగాన్ని ఆవిష్కరించే తిక్కన పద్యం గమనార్హం.

**క.** **'పతిమదికి నింత యెక్కిన**
**యతివ గదా పుణ్యవతి; ప్రియాలాపము లీ**
**గతి వినఁగాంచిఁజన్మము**
**గృతకృత్యం బయ్యెనాకు; గెలచితి జమునిన్'**

**(శాంతిపర్వము, తృతీయాశ్వాసము, పద్యం: 311, పుట:438)**

పెనిమిటి మెప్పుపొందిన స్త్రీ ఎంతో పుణ్యవంతురాలు. నన్ను గురించి నా మగడు మాట్లాడిన మాటలు చెవులారా వినగలిగాను. నా జన్మ ధన్యమైంది. యముడిని గెలిచాను.

ఈ పద్యంలో 'గెలిచితి జమునిన్' అనే పదాలు తెలుగు నుడికారపు సొంపును తెలియజేస్తున్నాయి. 'యమ' శబ్దానికి వికృతిగా 'జమ' శబ్దం ప్రయుక్తం.

తిక్కన తన నుడికారంలో వ్యక్తుల స్వభావాన్ని, జంతువుల స్వభావాన్ని ఉదాత్తంగా చూపి ప్రజల భాషకు దగ్గరయ్యే విధంగా తన రచన సాగించాడు.

**అనుశాసనికపర్వములో తిక్కన నుడికారం:**

తెలుగు పదాలను పొందికగా అమర్చుస్తూ గాంభీర్యమైన భావాలకనుగుణంగా పద్యాలు రాయడంలో తిక్కన సిద్ధహస్తుడు. తిక్కన పద్యాలు తెలుగు భాషకు జీవం పోశాయి. కేవలం తెలుగు పదాలనే వాడాలి, లేదా సంస్కృత పదాలను మాత్రమే వాడాలి అని అనుకోకుండా

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
( Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:10(5), October, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

సందర్భాన్ని బట్టి తన రచనా శిల్పాన్ని మార్చి రాయగల శక్తి తిక్కన కవిత్వంలో దీపిస్తూ ఉంది. ఇది ఆనుశాసనికపర్వములోని కొన్ని విషయాలను చూస్తే మనకు అర్థమవుతుంది.

శాంతిపర్వ కథార్థాలు విన్న ధర్మరాజు మనసుకు శాంతి కుదరలేదు. దానికి భీష్ముడు చెప్పిన విషయాల్లో ముఖ్యమైంది 'గౌతమీ లుబ్ధక సర్ప మృత్యుకాల సంవాదము'. ఈ కథలో ఆయువు పట్టు యముడి సందేశంగా తిక్కన రచించాడు.

తిక్కన ప్రబోధాన్ని, తత్త్వాన్ని పఠిత హృదయానికి సూటిగా హత్తుకొనే విధంగా కందాన్ని ఎంచుకోవడం తన రచనా శిల్పానికి నిదర్శనంగా నిలిచింది. పైన వివరించినట్లుగా ఆనుశాసనిక పర్వములోని చాలా కథల్లో తిక్కన కంద పద్యాలు రాశాడు. ఈ కంద పద్యానికి ప్రేరణగా నిలిచిన కథ 'గౌతమీ లుబ్ధక సర్ప మృత్యుకాల సంవాదమే'. కందాన్ని స్పష్టతకూ, నాటకీయతకూ, సారళ్యానికి, సార్థకశబ్ద ప్రయోగానికీ శక్తివంతమైన సాధనంగా తిక్కన వాడుకొన్నాడు.

తిక్కన, సూక్తిని రాసేటప్పుడు సామాన్యులకు అర్థమయ్యేవిధంగా సామాన్య ధోరణిలోనే రాశాడు. ఇక్కడ ఆయన నుడికారపు సొంపు, ఇంపు గొలుపుతూ ఉంది.

**క. 'విను; కర్మం బొనరించును**
**జననము, మరణంబు, నదియ సౌఖ్యము, దుఃఖం**
**బును గావించుం, దన చే**
**సిన దానిం బడకపోవ శివునకు వశమే'**

**(ఆనుశాసనిక పర్వము, ప్రథమాశ్వాసము, పద్యం:34, పుట:12)**

జీవుడు తాను చేసిన కర్మవలననే పుట్టుక, చావూ పొందుతున్నాడు. అదే సుఖ దుఃఖాలకూ కారణమవుతున్నది. తాను చేసిన కర్మను తప్పుకొని పోవటం శివుడికి కూడా సాధ్యం కాదు. (అంటే ఇక మనిషెంత?)

- తిక్కన ఉపాఖ్యాన వైభవాన్ని చక్కగా ఆవిష్కరించాడు. పాఠకులకు ఇంపుగొలిపే సరళమైన నుడికారాన్ని మనసుకు హత్తుకొనే విధంగా ప్రయోగించాడు.

**చ. ఘనతరకంధరుండు, దృఢకాయుఁడు, దీప్తముఖుండు, రక్తలో**
**చనుఁడు, మహోత్తమాంగకుఁడు, చారుసుసంగత పక్షసారమం**
**దనుఁడు, పరిస్ఫుర ద్ద్యుతి విడంబిత బాలదివాకరుండు, లో**
**కనయన పర్వనిర్వహణకారి సుపర్ణుఁడు పుట్టె భూవరా!**

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
( Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:10(5), October, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

**(అనుశాసనిక పర్వము, ప్రథమాశ్వాసము, పద్యం: 177, పుట:64)**

ధర్మరాజా! గరుత్మంతుడు (రెక్కలు కలవాడు) జన్మించాడు. (అత డెట్లా ఉన్నాడంటే) అతడు బలిసినమెడతో; బలిష్ఠమైన దేహంతో, అగ్నివలె జ్వలించే ముఖంతో, ఎర్రని నేత్రాలతో, కాంతితో ప్రకాశించే బాలసూర్యుడి వంటివాడు, సర్వలోకాల నేత్రాలకు పండుగను కల్పించేవాడు (ఆనందదాయకుడు) ఐనవాడు.

ఈ పద్యమంతా సుపర్ణుడి అంటే గరుత్మంతుడి గొప్ప ఆకారాన్ని వర్ణిస్తుంది. ఈ పద్య రచనలో 'కళ్ళను అగ్నితో పోల్చి' చెప్పడం గమనార్హం.

- ఆధ్యాత్మికం, అధిదైవికం, అధిభౌతికం అనే మూడు తాపత్రయాలకు ఆధారమై వాటిలో తానూ జీవిస్తూ కర్త, భర్త, హర్త అయిన భగవంతుడి గురించి సనత్సుజాతుడు వివరించి, నారదుడికి చెప్పిన అంశాలను అరటిపండు ఒలిచి చేతిలో పెట్టినట్లు అందించి, భీష్ముడు ముగింపుగా చెప్పిన ఈ పద్యం భక్తిజ్ఞాన పరిదీప్తిగా నిలిచింది. అర్థం చేసుకోవడానికి వీలుకాని అంశాన్ని చెప్పినప్పటికీ అర్థమయ్యే విధంగా ఈ పద్యాన్ని రూపొందించడం విశేషం.

**ఉ. 'ఇంతకు మూలమై, యిరువదేనవ తత్త్వ మనంగ, వేద వే**
**దాంత పురాణవేద్యుఁడగు నప్పురుషుండు వెలుంగు, వాఁడ కా**
**లాంతకుఁడైన యచ్యుతుఁడనంతుఁడు, యోగిజనాంతరంగ వి**
**శ్రాంతుఁడు, విష్ణుఁడద్వయుఁ, డసంగుఁడు గౌరవవంశదీపకా!'**

**(అనుశాసనిక పర్వము, ప్రథమాశ్వాసము, పద్యం: 336, పుట: 123)**

'ధర్మజా! ఈ ఇరవైనాలుగు తత్త్వాలకు మూలమైన తత్త్వం ఇరవై ఐదవది విష్ణువన్న పేరున ఉన్న పురుషుడనే పేరు గలది. అది పురాణ, వేద, ఉపనిషత్తులచేత ఎరుగనైనది. కాలమున కంతకుడు, అద్వయుడు, అసంగుడు అతడు. అతడి పేరు విష్ణువు. తిక్కన ఈ పద్యంలో విష్ణువు గొప్పతనాన్ని చక్కగా తెలియజేశాడు.

- సనత్కుమారుడు మాహాజ్ఞాని. ఆయనవద్దకు మహాశివుడే వచ్చి ఆధ్యాత్మిక తత్త్వాలను అడిగి తెలుసుకొన్న అపూర్వ సంవాదం అనుశాసనిక పర్వంలోని 'హరసనత్కుమార సంవాదం'. సంస్కృత వేదాంత పరిభాషలోని తార్కిక క్లిష్టతను తెలుగులో దూరం చేసి తిక్కన విజ్ఞతను ప్రకటించాడు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
( Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:10(5), October, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

**క.** **జలమున మీను నుదుంబర**
**ఫలమున మశకములుఁబోలెఁ బ్రకృతిం దా ని**
**మ్ముల నునికి తెలిసి వేర్పా**
**టలవఱిచిన పురుషుఁ డవ్యయత్వముఁ పొందున్.**

**(అనుశాసనిక పర్వము, చతుర్థాశ్వాసము, పద్యం: 232, పుట: 556)**

నీటిలో చేపా, మేడిపండులో పురుగులూ ఉన్నట్లుగా తాను ప్రకృతిలో ఉన్నానని తెలిసికొని, దాని నుండి వేరుకావటం అభ్యాసం చేసి, సిద్ధిపొందిన పురుషుడు అమృతత్వస్థితి పొందుతాడు.

ఈ కందపద్యం ద్వారా తిక్కన రచనకు భావవాహికంగా విరాజిల్లే ఆధ్యాత్మికాంశాలు వెల్లడౌతాయి. ఇందులోని అంతరార్థం తిక్కన నుడికారానికి మరింత శోభను చేకూర్చింది.

**ముగింపు:**

మహాభారతంలో తిక్కన ఎక్కువ భాగం కందపద్యాల ద్వారా నుడికార వైభవాన్ని చాటుకొన్నాడు. గద్యాలను, వృత్త పద్యాలను కూడా వాడి శోభచేకూర్చాడు. తెలుగు భాష బాగా వ్యాపించేందుకు ఆయన నుడికారం ఎంతగానో తోడ్పడుతుందంటే అతిశయోక్తి కాదు. అది అందంగానూ, హృద్యంగమంగానూ ఉండి పాఠకులను బాగా ఆకట్టుకొంటుంది. ఈ నుడికారాన్ని చదవడం ద్వారా పాఠకులు పదజాలాన్ని, అర్థగౌరవాన్ని పెంపొందించుకొనేందుకు ఎక్కువ అవకాశం ఉంటుంది.

**ఆధార గ్రంథాలు:**

- కవిత్రయ విరచిత శ్రీమదాంధ్ర మహాభారతము, శాంతిపర్వము, తితిదే, తిరుపతి.
- కవిత్రయ విరచిత శ్రీమదాంధ్ర మహాభారతము, అనుశాసనిక పర్వము,తితిదే, తిరుపతి.